క్లుప్తంగా

గోదావరి జలాల పరిశీలన

మోత్కూరు: మోత్కూరు బిక్కేరు వాగుకు చేరిన గోదావరి జలాలను శనివారం ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య స్థానిక బ్రిడ్జి వద్ద పరిశీలించారు. ఈ సందర్భంగా రైతులతో ఆయన ముచ్చటించారు. ఆలేరు, తుంగతుర్తి ప్రాంతాల్లో రైతులను సస్యశ్యామలం చేయడానికి తనతోపాటు ఎమ్మెల్యే సామేల్ కృషి చేస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ డైరెక్టర్ పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, రైతులు ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత

భువనగిరి: పట్టణంలో 33కేవీ సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా ఆదివారం విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నట్లు విద్యుత్ పట్టణ ఏఈ సాయికృష్ణ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తున్నామని, పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

నేతన్న పొదుపు పథకానికి 3176 దరఖాస్తులు

భూదాన్‌పోచంపల్లి: పోచంపల్లి పరిధిలో నేతన్న పొదుపు పథకానికి 3,176 దరఖాస్తులు వచ్చినట్లు జిల్లా చేనేత, జౌళిశాఖ ఏడీఓ, చేనేత సహకార సంఘం పర్సన్ ఇన్‌చార్జ్ శ్రీనివాసరావు తెలిపారు. శనివారం పట్టణ కేంద్రంలోని చేనేత సహకార సంఘంలో నేతన్న పొదుపు పథకానికి చేనేత కార్మికుల నుంచి దరఖాస్తులను స్వీకరించారు. శనివారంతో గడువు ముగిసిందని తెలిపారు.

సీసీ రోడ్డు పనుల పరిశీలన

మోత్కూరు: మోత్కూరు మున్సిపల్ పరిధిలో మెయిన్ రోడ్డు వెంట రూ.5 కోట్ల వ్యయంతో నిర్మిస్తున్న సీసీ రోడ్డు పనులను శనివారం కమిషనర్ సతీష్‌కుమార్ పరిశీలించారు. సీసీ రోడ్డు పనులు నాణ్యతా ప్రమాణాలతో చేయాలని సూచించారు. ఆయన వెంట పబ్లిక్ హెల్త్ ఏఈ సురేష్, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

డంపింగ్ యార్డు పరిశీలన

మోత్కూరు: మార్నింగ్ శానిటేషన్ కార్యక్రమంలో భాగంగా మోత్కూరు మున్సిపల్ పరిధిలోని భువనగిరి రోడ్డులో భూషవానికుంట సమీపంలో ఉన్న డంపింగ్ యార్డును శనివారం మున్సిపల్ సతీష్‌కుమార్ పరిశీలించారు. తడి చెత్త, పొడిచెత్తను మున్సిపల్ సిబ్బందికి వేర్వేరుగా అందించాలని కోరారు.

బీజేపీ నాయకుల ఎన్నికల ప్రచారం

భువనగిరి: ఈ నెల 27న జరగనున్న వరంగల్, నల్లగొండ, ఖమ్మం ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా శనివారం భువనగిరి పట్టణంలో బీజేపీ నాయకులు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. బీజేపీ ఎమ్మెల్సీ అభ్యర్థి సర్వోత్తమ్‌రెడ్డికి మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల అసెంబ్లీ నియోజకవర్గ ప్రభావరి వట్టిపల్లి శ్రీనివాస్‌గౌడ్, చందా మహేందర్ గుప్తా, నాయకులు మాయ దశరథ, సుర్వి శ్రీనివాస్, వైజయంతి, భిక్షపతి నీలం రమేష్, సుమ, లక్ష్మీనారాయణ ఉన్నారు.

రాజాపేట: రాబోయే నల్లగొండ, ఖమ్మం, వరంగల్ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థి పులి సర్వోత్తమ్‌రెడ్డిని గెలిపించాలని కోరుతూ శనివారం రాజాపేట మండల బీజేపీ అధ్యక్షుడు మేకల రమేష్ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజాపేట, పాముకుంట ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ ఓటర్లను కలిసి ఓట్లు అభ్యర్థించారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా కౌన్సిల్ మెంబర్ పుట్ట వీరయ్య, మండల ఉపాధ్యాయ ఎన్నికల ఇన్‌చార్జ్ షాపురం శ్రీశైలం, రాజాపేట మండల బీసీ మోర్చా అధ్యక్షులు కాకల్ల నవీన్, పాముకుంట బూత్ అధ్యక్షుడు రంగ నరేష్, నాయకులు పాల్గొన్నారు.

కిషన్‌రెడ్డిని కలిసిన బీజేపీ జిల్లా అధ్యక్షుడు


కిషన్‌రెడ్డికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న అశోక్

రాజాపేట: బీజేపీ జిల్లా అధ్యక్షుడి ఊట్కూరి అశోక్ గౌడ్ నియామకమైన సందర్భంగా శనివారం బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసారు. అశోక్ గౌడ్‌ను కిషన్‌రెడ్డి సత్కరించి, అభినందనలు తెలిపారు. కిషన్‌రెడ్డిని కలిసిన వారిలో జిల్లా మాజీ అధ్యక్షుడు పాశం భాస్కర్, నాయకులు చంద్రశేఖర్, మేక రాంరెడ్డి తదితరులు ఉన్నారు.

మడేలయ్య ఉత్సవాలకు రూ.20వేల విరాళం

సంస్థాన్ నారాయణపురం: మండలంలోని మల్లారెడ్డిగూడెం గ్రామంలో నిర్వహిస్తున్న మడేలయ్య ఆలయ ఉత్సవాలకు గుడిమల్కాపురం మాజీ ఎంపీటీసీ సభ్యుడు, బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు శివరాత్రి కవితవిద్యాసాగర్ రూ.20 వేల విరాళాన్ని దేవాలయ కమిటీ సభ్యులకు శనివారం అందజేశారు. కార్యక్రమంలో మల్లారెడ్డిగూడెం బీఆర్‌ఎస్ గ్రామ శాఖ అధ్యక్షుడు జినుకుల కిరణ్ కుమార్ తదితరులున్నారు.

ప్రయాణం ప్రాణ సంకటం

రామన్నపేట: మండల కేంద్రానికి పది కిలోమీటర్ల దూరంలో ఉన్న ఉత్తటూరు గ్రామానికి చుట్టూ ఉన్న బీటీ రోడ్లు దెబ్బతిన్నాయి. మండల కేంద్రానికి వెళ్లే జనంపల్లి రోడ్డుపై కంకర తేలింది. ఉత్తటూరు– వనిపాకల మధ్య పన్నెండు సంవత్సరాల క్రితం వేసిన బీటీరోడ్డు దెబ్బతిన్నది. ఉత్తటూరు– ఇస్కిళ్ల, ఉత్తటూరు– కక్కిరేణి గ్రామాల మధ్య గల మట్టి రోడ్లు సైతం దెబ్బతిన్నాయి. రోడ్లకు మరమ్మతులు చేయించి ఇబ్బందులు తొలగించాలని గ్రామస్తులు కోరుతున్నారు.


ఉత్తటూరు- జనంపల్లి గ్రామాల మధ్య కంకర తేలిన రోడ్డు


ఉత్తటూరు- ఇస్కిళ్ల గ్రామాల మధ్య దెబ్బతిన్న రోడ్డు

అటవీ క్షేత్రంలో మంటలు


అటవీ క్షేత్రంలో ఎగసిపడుతున్న మంటలు

చౌటుప్పల్: చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని చిన్నకొండూర్ రోడ్డులో గల సెంట్రల్ అటవీ క్షేత్రంలో శనివారం మంటలు చెలరేగాయి. ఎండల తీవ్రత కారణంగా చెట్లు, గడ్డి ఎండిపోవడంతో మంటలు వేగంగా వ్యాపించాయి. దట్టమైన పొగలు అలుముకున్నాయి. సమాచారం అందుకున్న అటవీశాఖ అధికారులు స్థానిక ఫైర్‌స్టేషన్‌కు సమాచారం అందించారు. హుటాహుటిన అక్కడకు చేరుకున్న ఫైర్ సిబ్బంది మంటలను ఆర్పేశారు. ప్రమాదానికి గల కారణాలు తెలియరాలేదు.

బంజారాల ఆరాధ్య దైవం సేవాలాల్

భువనగిరిటౌన్: బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతిని శనివారం భువనగిరిలో బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ, మండల శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ ఎన్నబోయిన ఆంజనేయులు, బిఆర్‌ఎస్ పట్టణ, మండల అధ్యక్షుడు ఏవి కిరణ్ కుమార్, జనగాం పాండు, బీఆర్‌ఎస్ పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి రచ్చ శ్రీనివాస్ రెడ్డి, బిఆర్‌ఎస్ నాయకులు పాల్గొన్నారు. అదేవిధంగా పూలే అంబేద్కర్ విజ్ఞాన కేంద్రంలో భాస్కర్ నాయక్ ఆధ్వర్యంలో విద్యుత్ గిరిజన ఉద్యోగులు నిర్వహించిన సేవాలాల్ జయంతి కార్యక్రమంలో కేతావత్ హరీష్ కుమార్, హరి సింగ్ నాయక్, రాజు నాయక్, విజయ్ నాయక్, నరేందర్ నాయక్, నరసింహ నాయక్, మంగా, రమేష్ నాయక్, మంగ్తా నాయక్, దేవేందర్ నాయక్, నరసింహ నాయక్, సుదర్శన్ నాయక్ పాల్గొన్నారు.

విద్యార్థులకు వ్యాసరచన, ఉపన్యాస పోటీలు

భువనగిరి: సంత్ సేవాలాల్ జయంతి సందర్భంగా భువనగిరి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శనివారం బంజారా ఉత్సవ సమితి ఆధ్వర్యంలో వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా మండలంలోని ఎస్‌ఆర్ స్కూల్‌కు చెందిన పిన్నం ధరణి పాటల పోటీల్లో ప్రథమ, భవ్యశ్రీకి రెండో ద్వితీయ బహుమతి సాధించారు. ఉపన్యాస పోటీల్లో మొదటి బహుమతి మేడబోయిన భవ్యశ్రీ, ద్వితీయ బహుమతి భూక్య దివ్య సాధించారు. బహుమతులు సాధించిన విద్యార్థులను ప్రిన్సిపాల్ శ్రీరాములు, డైరెక్టర్ రాజ్‌కుమార్, శ్రీశైలం అభినందించారు.

సేవాలాల్ జయంతి

బీజేపీ గిరిజన మోర్చా ఆధ్వర్యంలో శనివారం భువనగిరి పట్టణంలోని వినాయక చౌరస్తా, పార్టీ జిల్లా కార్యాలయంలో సంత్ సేవాలాల్ జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో గిరిజన మోర్చా జిల్లా అధ్యక్షుడు అజ్మీర్ కిషన్ నాయక్, రాష్ట్ర అధికార ప్రతినిధి భూక్య నరేష్ నాయక్, బీజేపీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో రత్నపురం బలరాం, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ మాయ దశరథ, బీజేపీ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చందా మహేందర్ గుప్తా, నాయకులు పాల్గొన్నారు.


భువనగిరిటౌన్: భువనగిరిలో సేవాలాల్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో:

బీఆఎస్ పట్టణ, మండల కమిటీ ఆధ్వర్యంలో స్థానిక రైతు బజార్ ఎదురుగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ అంజనేయులు, పార్టీ పట్టణ, మండల కమిటిల అధ్యక్ష, కార్యదర్శులు ఏవీ కిరణ్‌కుమార్, జనగాం పాండు, రచ్చ శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు.

సేవాలాల్ స్ఫూర్తితో ముందుకు సాగాలి

రాజాపేట: సేవాలాల్ స్ఫూర్తితో ముందుకు సాగాలని తహసీల్దార్ దామోదర్, గోర్సిక్ వాడి మోటివేషన్ సేవాలాల్ సేన అధ్యక్షుడు రాములు నాయక్ అన్నారు. రాజాపేట మండలంలోని పుట్టగూడెం గిరిజన తండాలో సేవాలాల్ మహారాజ్ గుట్టపై గ్రామస్తుల ఆధ్వర్యంలో సేవాలాల్ జయంతి ఉత్సవాలు నిర్వహించారు. ఈ సందర్భంగా భోగ్ బండార్ హోమం జరిపించారు.


వినాయక చౌరస్తా వద్ద సేవాలాల్ చిత్రపటానికి పూలమాల వేస్తున్న బీజేపీ నాయకులు

కార్యక్రమంలో లచ్చ నాయక్, అధికారులు ఎంపీఓ కిషన్, గ్రామ ప్రత్యేక ఆఫీసర్ చంద్రారెడ్డి, ఏఎస్ఐ ప్రకాష్ పాల్గొన్నారు.

బొమ్మలరామారం: సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి వేడుకలను శనివారం బొమ్మలరామారంలో గిరిజనులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సేవాలాల్ ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మాలోత్ శ్రీరాములు నాయక్ ఆధ్వర్యంలో చీకటి మామిడి గ్రామం నుంచి శ్రీ తిరుమల నాథ స్వామి ఆలయ ప్రాంగణం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. ఎస్ఐ శ్రీశైలం సేవాలాల్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆల్ ఇండియా బంజారా సేవా సంఘ్ యాదాద్రి జిల్లా అధ్యక్షుడు ధీరావత్ శ్రీను నాయక్, దీరావత్ రాజన్ నాయక్, శంకర్ నాయక్, లింగానాయక్, శ్రీహరి నాయక్, పాచ్యా నాయక్, వెంకటేష్ నాయక్,బానోత్, కుమార్ నాయక్, బాలు నాయక్. రవి నాయక్ పాల్గొన్నారు.

బీబీనగర్: మండలంలోని గుర్రాలదండి సేవాలాల్ గుట్ట వద్ద సంత్‌సేవాలాల్ జయంతి నిర్వహించారు, కాంగ్రెస్ నాయకులు పాట్టోళ్ల శ్యామ్‌గౌడ్, గోళి పింగళ్‌రెడ్డి, సత్తిరెడ్డి, నరేంధర్‌రెడ్డి, చంద్ర బానునాయక్, గోపి నాయక్, రాజేందర్, సతీష్‌నాయక్ పాల్గొన్నారు.

ఎండిపోయిన ఏరులో గంగను పారించిన సీఎం

- తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్

మోత్కూరు: ఎండిపోయిన బిక్కేరు వాగులో గోదావరి జలాలు పారించిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికే దక్కుతుందని తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్ అన్నారు. శనివారం మోత్కూరు బిక్కేరు బ్రిడ్జి వద్దకు చేరిన గోదావరి జలాలకు పసుపు, కుంకుమతో పూజలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ఈ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయడమే లక్ష్యంగా పని చేస్తానన్నారు. ఎన్నికల కోడ్ అనంతరం తన స్వగ్రామమైన ధర్మారం వరకు మోత్కూరు మండలంలోని ధర్మాపురం వద్ద బునాదిగాని కాల్వ పునర్నిర్మాణ పనులను మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభింపజేస్తామని తెలిపారు. మోత్కూరు బిక్కేరుపై నూతన బ్రిడ్జి నిర్మాణానికి మంత్రి వెంకట్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు చెప్పారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, జిల్లా నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహారెడ్డి, అవిశెట్టి అవిలిమల్లు, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ గుర్రం కవిత, మాజీ వైస్ చైర్మన్ బొల్లేపల్లి వెంకటయ్య, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ లింగాల నర్సిరెడ్డి, డైరెక్టర్లు పన్నాల శ్రీనివాస్‌రెడ్డి, పోచం జగన్, నాయకులు పల్లవు సమ్మయ్య, మందుల సురేష్, ముద్దం జయశ్రీ, ప్రమీల పాల్గొన్నారు.


గోదావరి జలాలకు పూజలు చేస్తున్న ఎమ్మెల్యే

మున్సిపాలిటీల్లో ఉపాధి హామీ అమలు చేయాలి


సభ్యత్వం అందజేస్తున్న యాదగిరి

మోత్కూరు: మున్సిపాలిటీల్లో ఉపాధి హామీ పథకాన్ని అమలు చేసి పేదలకు పనులు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు బొల్లు యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ఆయన మోత్కూరులోని సుందరయ్య కాలనీలో ఇంటింటికి తిరిగి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా వ్యవసాయ కార్మిక సంఘం సభ్యత్వాలు అందజేశారు. ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సమయంలో పట్టణాల్లో ఉపాధి హామీ పథకాన్ని పునరుద్ధరిస్తామని ఇచ్చిన హామీని అమలు చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ సభ్యురాలు రాచకొండ రాములమ్మ, పట్టణ కమిటీ ఉపాధ్యక్షుడు కందుకూరు నర్సింహ, పట్టణ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వ్యవసాయంపై అవగాహన


రైతులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

రాజాపేట: మండల కేంద్రంలోని రైతు వేదికలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలో శనివారం వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త అనిల్ కుమార్, శాస్త్రవేత్త మధుశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

మోత్కూరు: మోత్కూరు మండలం అనాజిపురం గ్రామానికి చెందిన చుక్క భిక్షపతి గుండెపోటుతో ఆకస్మికంగా మృతి చెందాడు. బీఆర్‌ఎస్ పార్టీ జిల్లా నాయకుడు, సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఈసీ మెంబర్ డాక్టర్ కోక భిక్షం శనివారం భిక్షపతి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు రూ.5వేల ఆర్థికసాయం అందజేశారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ లక్ష్మీయాదయ్య, నాయకులు పాల్గొన్నారు.

హామీలు అమలు చేయాలి

భువనగిరిటౌన్: రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల్లో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఆటో యూనియన్ జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శనివారం భువనగిరిలోని కొత్త బస్టాండ్ ఎదురుగా ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ మాట్లాడుతూ.. మహాలక్ష్మి పథకం పేరుతో మహిళలకు బస్సుల్లో ఉచిత ప్రయాణం సదుపాయం కల్పించడంతో ఆటోల్లో ఎవరూ ఎక్కడం లేదని, దీంతో ఆటో డ్రైవర్లు తమ కుటుంబాలను పోషించుకోవడం కష్టంగా మారిందన్నారు. కార్యక్రమంలో ఆటో యూనియన్ జిల్లా అధ్యక్షుడు గనబోయిన వెంకటేష్ ప్రధాన కార్యదర్శి సామల భాస్కర్, ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యుడు సామల శోభన్ బాబు, కృష్ణ, భూపాల్ రెడ్డి, వెంకటేష్, పాండు, చంద్రయ్య, రమేష్, భిక్షపతి పాల్గొన్నారు.


మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మను దహనం చేస్తున్న నాయకులు

కష్టపడ్డ కార్యకర్తలకు ఎన్నికల్లో గుర్తింపు

- ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

ఆత్మకూరు(ఎం): పార్టీ కోసం కష్టపడి పనిచేసే కార్యకర్తలకు స్థానిక సంస్థలు, మున్సిపల్, సర్పంచ్ ఎన్నికల్లో గుర్తింపు ఉంటుందని ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య తెలిపారు. శనివారం ఆత్మకూర్(ఎం)లో నిర్వహించిన మండలస్థాయి సమావేశంలో మాట్లాడారు. పార్టీ విజయం కోసం కార్యకర్తలు, నాయకులు సమన్వయంతో పని చేయాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏడాదికాలంలో చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమం ఎజెండాగా కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందన్నారు. బీఆర్‌ఎస్ ప్రభుత్వం పదేళ్లలో చేయని అభివృద్ధిని కాంగ్రెస్ సర్కార్ ఏడాదిలోనే చేసి చూపించిందన్నారు. కులగణన సర్వేపై ప్రతిపక్షాలు చేస్తున్న విమర్శలు అర్థరహితమన్నారు. ఆలేరు నియోజకవర్గాన్ని సస్యశ్యామలం చేయడమే తన లక్ష్యమని, గోదావరి జలాలతో రైతులు సంతోషంగా ఉన్నారని పేర్కొన్నారు. ఆత్మకూరు(ఎం), మోత్కూరు ప్రాంతాలకు సాగునీరు అందించే బునాదిగానికాల్వ పనులు వచ్చే నెల రెండో వారంలో ప్రారంభిస్తామని చెప్పారు. సమావేశంలో డీసీసీ అధ్యక్షుడు అండెం సంజీవరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ నూనెముంతల విమల, మండల అధ్యక్షుడు యాస లక్ష్మారెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ జిల్లాల శేఖర్‌రెడ్డి, డైరెక్టర్లు నోముల వెంకట్‌రెడ్డి, తండ నర్సింహ, పాశం వినోద, మాజీ ఎంపీపీ తండ మంగమ్మ, మాజీ సర్పంచ్ జెన్నాయికోడె నగేష్, మాజీ ఎంపీటీసీ దిగోజు నర్సింహాచారి, పట్టణ అధ్యక్షుడు పోతగాని మల్లేశం గౌడ్, నాయకులు ముద్దసాని సిద్దులు, బత్తిని ఉప్పలయ్య, దొంతరబోయిన భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య

సంక్షిప్త సమాచారం

వివరాలు నమోదు చేసుకోవాలి

భువనగిరి: కులగణన సర్వేలో గతంలో వివరాలు నమోదు చేసుకోని వారు తిరిగి నమోదు చేసుకోవచ్చని భువనగిరి ఎంపీడీఓ శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టోల్ ఫ్రీ నంబర్ 040-21111111 ద్వారా పేరు నమోదు చేసుకుంటే వారి ఇంటికి వచ్చి సర్వే ఫారం పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు.

ఆలయ హుండీ లెక్కింపు

యాదగిరిగుట్ట రూరల్: మండలంలోని మల్లాపురం గ్రామంలో దేవానాయక్ మర్రి దేవాలయంలోని హుండీని శనివారం ఆలయ అధికారులు లెక్కించారు. ఈమేరకు రూ.1,58,377 వచ్చినట్లు ఆలయ అధికారులు వెల్లడించారు. కార్యక్రమంలో తహసీల్దార్ దేశ్యా నాయక్, దేవాదాయ శాఖ అధికారులు, పంచాయతీ కార్యదర్శి పాల్గొన్నారు.

రోడ్డు మరమ్మతులు చేయాలని వినతి

మోత్కూరు: మోత్కూరు బిక్కేరు వాగు బ్రిడ్జి నుంచి తూర్పు వైపునకు లోపలికి వెళ్లే బాటను ఫార్మేషన్ రోడ్డుగా మార్చాలని కోరుతూ శనివారం తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్‌కు ఆ ప్రాంత రైతులు వినతి పత్రం అందజేశారు. వారిలో బోయిని యాకయ్య, పోతరబోయిన నర్సయ్య, ఎడ్ల చంద్రయ్య, నిలిగొండ అంజయ్య, బోయిని లచ్చయ్య, వట్టిపు రాములు, జినుకల నాగరాజు, మొదెళ్ల ముత్యాలు, పాతరబోయిన వెంకటయ్య, బందారు చిరంజీవి తదితరులు ఉన్నారు.

20న చలో హైదరాబాద్

భూదాన్‌పోచంపల్లి: కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఆరు గ్యారంటీ స్కీమ్‌లను అమలు చేయాలని డిమాండ్‌చేస్తూ ఈనెల 20న సీపీఐ(ఎంఎల్) న్యూ డెమోక్రసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లోని ఇందిరాపార్కు వద్ద చేపట్టిన ధర్నాను జయప్రదం చేయాలని మండల నాయకుడు పగుడాల శివ కోరారు. శనివారం భూదాన్‌పోచంపల్లిలో చలో హైదరాబాద్ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో పోతగల్ల నర్సింహ, పగిడిమర్రి ప్రవీణ్, రంజిత, రవికుమార్, లాలు, వినయ్, రాజేశ్, ప్రసాద్, హరివర్ధన్, ధన్‌రాజు పాల్గొన్నారు.

రాయగిరిలో ముగిసిన బ్రహ్మోత్సవాలు

భువనగిరి: మండలంలోని రాయగిరిలో ఈ నెల 11న ప్రారంభమైన వేంకటేశ్వర స్వామి దేవాలయ వార్షిక బ్రహ్మోత్సవాలు శనివారం ముగిసాయి. ముగింపు రోజున మధ్యాహ్నం శతఘటాభిషేకం నిర్వహించారు. సాయంత్రం కొండ పైన ఉన్న స్వామివారు తిరిగి గ్రామానికి చేరుకోవడంతో ఆలయ ధర్మకర్త వెంకటాచార్యులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ ఆంజనేయులు, నాయకులు బాల నర్సింహ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

శక్తివంచన లేకుండా పనిచేయాలి

చౌటుప్పల్ రూరల్: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కార్యకర్తలు శక్తివంచన లేకుండా పనిచేయాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ అన్నారు. చౌటుప్పల్ మండలంలోని చిన్నకొండూర్ గ్రామంలో శనివారం గ్రామశాఖ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారంటీలను కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ప్రజలు తిరిగి కేసీఆర్ పాలన కోసం ఎదురు చూస్తున్నారన్నారు. సమావేశంలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్‌రెడ్డి, నాయకులు ఢిల్లీ మాధవరెడ్డి, అల్మాసిపేట కిష్టయ్య, కొత్త పర్వతాలు, మెట్టు మహేశ్వర్‌రెడ్డి, చెక్క రాములు, గరిసె జంగయ్య, శ్రీకాంత్, మధు, స్వామి పాల్గొన్నారు.

కారు అదుపుతప్పి వ్యక్తికి గాయాలు

అడ్డగూడూరు: కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొనడంతో వ్యక్తికి గాయాలయ్యాయి. ఈ సంఘటన శనివారం అడ్డగూడూరు మండల పరిధిలోని చౌల్లరామారం స్టేజీ వద్ద తొర్రూరు– వలిగొండ ప్రధాన రోడ్డుపై చోటు చేసుకుంది. ఎస్ఐ నాగరాజు తెలిపిన వివరాల ప్రకారం.. జనగాం జిల్లాకు చెందిన బండి బీరయ్య తన కుమారులతో కలిసి ఒగ్గు కథలు చెబుతూ జీవనం సాగిస్తుండేవాడు. శనివారం తెల్లవారుజామున కారులో నార్కట్‌పల్లి మండలంలో ఒగ్గు కథ చెప్పడానికి వెళ్తున్న క్రమంలో చౌల్లరామారం స్టేజీ సమీపంలో ఎదురుగా కుక్క అడ్డు వచ్చింది. దానిని తప్పించబోయి కారు అదుపు తప్పి డివైడర్‌ను ఢీకొట్టింది. దీంతో కారులోని బండి మహేష్‌కు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. బీరయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నాగరాజు తెలిపారు.

కుక్కల దాడిలో గొర్రెలు మృతి

బీబీనగర్: మండలంలోని రాఘవాపురం గ్రామంలో శనివారం కుక్కలు దాడి చేసిన ఘటనలో 17గొర్రెలు మృతి చెందాయి. రాఘవాపురం గ్రామానికి చెందిన తెల్జూరి నర్సింహ గొర్రెల మందపై తెలవారుజామున వీధి కుక్కలు దాడికి పాల్పడ్డాయి. దీంతో 17గొర్రెలు అక్కడికక్కడే మృతి చెందాయి.

సీఎం రేవంత్ చిత్రపటానికి పాలాభిషేకం

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట పట్టణంలో ఎమ్మార్పీఎస్ యాదాద్రి భువనగిరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఎస్సీ ఏబీసీడీ వర్గీకరణ కలను నెరవేర్చిన ఘనత సీఎం రేవంత్ రెడ్డికి దక్కుతుందన్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ కూరెళ్ల రమేష్, అధ్యక్షులు మహేష్, అధికార ప్రతినిధి గుర్రం మహేందర్, నాగరాజు, శ్రీనివాస్, స్వామి, ఉప్పలయ్య ఉన్నారు.

మందుల సామేల్ చిత్రపటానికి పాలాభిషేకం

మోత్కూర్: మండలంలోని బిక్కేరు వాగులోకి గోదావరి జలాలు రావడంతో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు శనివారం ఎమ్మెల్యే మందుల సామేల్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు అవిశెట్టి అవిలిమల్లు, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, బయ్యని రాజు, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు సుంకిషల అనిల్, గుండు శ్రీను, అన్నెపు నరసింహ, పల్లపు సమ్మయ్య, మెంట నరసింహ, పల్లె భిక్షం, కోమటి జనార్దన్, రవి, సోమలింగం చారి, ఫకీర్ పాల్గొన్నారు.

ప్రజల మనిషి బొమ్మగాని ధర్మభిక్షం


సంస్థాన్ నారాయణపురంలో ధర్మభిక్షం విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న కూసుకుంట్ల


భువనగిరిటౌన్: ధర్మభిక్షం చిత్రపటానికి నివాళులర్పిస్తున్న నాయకులు

భువనగిరిటౌన్: భువనగిరిలో శనివారం సీపీఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. సీపీఐ జిల్లా కార్యదర్శి గోదా శ్రీరాములు మాట్లాడుతూ.. ధర్మభిక్షం ప్రజా సమస్యల పరిష్కారానికి పనిచేశారని, అందుకే ప్రజల మనిషిగా గుర్తింపు పొందారని తెలిపారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఏశాల అశోక్, ఎస్సీ విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యుడు సురుపంగ శివలింగం, లంబాడీ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు భాస్కర్ నాయక్, సీపీఐ భువనగిరి పట్టణ కార్యదర్శి పుట్ట రమేష్, మండల సహాయ కార్యదర్శి ఉడుత రాఘవులు, ఏఐఎస్‌ఎఫ్ జిల్లా అధ్యక్షుడు అభిలాష్, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు దాసరి లక్ష్మయ్య, నాయకులు పాల్గొన్నారు.

ధర్మభిక్షం ప్రజల గుండెల్లో నిలిచారు

సంస్థాన్ నారాయణపురం: మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం ప్రజల గుండెల్లో నిలిచారని మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి అన్నారు. శనివారం సంస్థాన్ నారాయణపురంలో గీత పనివారల సంఘం ఆధ్వర్యంలో ధర్మభిక్షం జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి పందుల యాదగిరి, సుర్వి యాదయ్య, యాదయ్య, గాలయ్య పాల్గొన్నారు.

యాదగిరిగుట్ట రూరల్: యాదగిరిగుట్ట పట్టణంలో కల్లుగీత సహకార సంఘం ఆధ్వర్యంలో మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు కళ్లెం కృష్ణగౌడ్ నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి కల్లె పల్లి మహేందర్, జిల్లా సమితి సభ్యులు ఉన్నారు.

వలిగొండ: బొమ్మగాని ధర్మభిక్షం జయంతి సందర్భంగా శనివారం వలిగొండ మండల కేంద్రంలోని సీపీఐ కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య, ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షుడు ఎల్లంకి మహేష్, సీపీఐ పట్టణ కార్యదర్శి సుద్దాల సాయికుమార్, నాయకులు పాల్గొన్నారు.

భూదాన్‌పోచంపల్లి: పట్టణ కేంద్రంలో శనివారం కల్లుగీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో మాజీ ఎంపీ ధర్మ భిక్షం జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో సంఘం అధ్యక్షుడు గునిగంటి మల్లేశం, నాయకులు తండ వెంకటేశం, మక్తాల పోచయ్య, కండె యాదయ్య, చెర్కు అంజయ్య, బండి యాదగిరి, కొయ్యడ నర్సింహ, సార బాలయ్య, చెర్కు మల్లేశం, తంతరపల్లి శ్రీనివాస్, కట్కూరి పాండు, వేముల సుమన్, తండ కిషన్ పాల్గొన్నారు.

రామన్నపేట: మాజీ ఎంపీ ధర్మభిక్షం ఆశయసాధనకు కృషి చేయాలని సీపీఐ మండల కార్యదర్శి ఊట్కూరి నర్సింహ, కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు బావండ్లపల్లి బాలరాజు కోరారు. ధర్మభిక్షం జయంతి సందర్భంగా శనివారం రామన్నపేటలో ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎర్ర రమేష్, బాలగోని మల్లయ్య, వీరమల్ల వెంకటయ్య, శివరాత్రి సమ్మయ్య, చెరుకు శివరాజ్, పల్లె మల్లేశం, రచ్చ యాదగిరి, కళ్లెం యాదగిరి, ఎర్ర కాటమయ్య పాల్గొన్నారు.

చౌటుప్పల్: మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం జయంతిని శనివారం చౌటుప్పల్‌లో సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఎంపీగా, ఎమ్మెల్యేగా ఈ ప్రాంతానికి అందించిన సేవలను, ప్రజల పక్షాన నిర్వహించిన ఉద్యమాలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్‌రెడ్డి, నాయకులు మోహన్‌రెడ్డి, రామలింగం, భిక్షపతి, వెంకటేష్, సుధాకర్, రాములు, తదితరులు పాల్గొన్నారు.

బడుగు బలహీన వర్గాల నేత ధర్మభిక్షం

ఆలేరురూరల్: బడుగు బలహీన వర్గాల కోసం అనేక పోరాటాలు చేసిన గొప్ప వ్యక్తి ధర్మభిక్షం అని సీపీఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు అన్నారు. ఆలేరు పట్టణంలో శనివారం గౌడ సంఘం ఆధ్వర్యంలో గీత పనివారి సంఘం ఆధ్వర్యంలో ధర్మభిక్షం జయంతి నిర్వహించారు. కార్యక్రమంలో గీతా పనివారి సంఘం జిల్లా నాయకుడు ఐలి సత్తయ్య, గౌడ సంఘం అధ్యక్షుడు గణగాని శంకర్, యాదయ్య, వెంకటేష్, కనకయ్య, రవి, మాణిక్యం, జానమ్మ, సంపత్ పాల్గొన్నారు.

మోత్కూరు: మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని గీత పారిశ్రామిక సహకార సంఘం కార్యాలయంలో, బీసీ రిజర్వేషన్ సాధన సమితి ఆధ్వర్యంలో మాజీ ఎంపీ కామ్రేడ్ ధర్మభిక్షం జయంతిని శనివారం వేర్వేరుగా నిర్వహించారు. కార్యక్రమంలో గీత పనివారల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య, మోత్కూరు సొసైటీ అధ్యక్షులు బీసు సత్తయ్య, సీపీఐ మండల, పట్టణ కార్యదర్శులు అన్నెపు వెంకట్, పులకరం మల్లేష్ పాల్గొన్నారు.

మోటకొండూర్: మండల కేంద్రంలో సీపీఐ ఆధ్వర్యంలో ధర్మభిక్షం జయంతి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి నివాళులర్పించారు. ఆయన చేసిన సేవలను గుర్తు చేసుకున్నారు. కార్యక్రమంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి బొలగాని సత్యనారాయణ, గాదెగాని మాణిక్యం, బొలగాని లక్ష్మీనారాయణ, వంగాల మల్లేష్ పాల్గొన్నారు.

గుండాల: గుండాల మండలం సుద్దాల గ్రామంలో మాజీ ఎంపీ ధర్మభిక్షం జయంతిని శనివారం సీపీఐ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు హరిశ్చంద్ర, మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య, నాయకులు పి.సత్యనారాయణ పాల్గొన్నారు.

బొమ్మలరామారం: మాజీ ఎంపీ బొమ్మగాని ధర్మభిక్షం జయంతిని బొమ్మలరామారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ధర్మభిక్షం చిత్ర పటానికి సీపీఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేష్ నివాళులర్పించారు.